17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం | 21 జనవరి 2024 | పేజీలు 9

### పారదర్శకంగా ఓటర్ల జాబితా

# సిద్ధం చేయాలి

**22న బూత్ స్థాయి నుంచి జిల్లాస్థాయి తుది ఓటర్ల జాబితా ప్రచురణ జరగాలి**

**ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి**




అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : ఫిర్యాదులను పారదర్శకంగా పరిశీలించాలని, ఎలాంటి తప్పులు లేకుండా ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి, ఐ.ఏ.ఎస్.(వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయముల అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్) ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2024 లో భాగంగా

మిగతా 3లో

### కదిరి అధికార పార్టీలో

# చల్లారని అసమ్మతి.!



కదిరి, మేజర్‌న్యూస్ : వైకాపా పార్టీ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యేలను కాదని, నూతన సమన్వయకర్తలను నియమించడంతో అధికార పార్టీలో అసమ్మతి రాజుకొంది. కదిరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డిని కాదని నియోజకవర్గ సమన్వయకర్తగా మక్బూల్ అహ్మద్‌ను నియమించడంతో మున్సిపాల్టీతో పాటు అన్ని మండలాల్లోని ప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా రాజీనామా చేసి అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు. ప్రజా ప్రతినిధుల రాజీనామాలను ఏమాత్రం అధిష్టానం పట్టించుకోక పోవడంతో కదిరి అధికార పార్టీలో అసమ్మతి మరింత రాజుకొంది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కదిరి పర్యటనకు శనివారం రావడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్దారెడ్డితో పాటు ఎంపీపీలు, పలువురు జడ్పీటీసీలు, ప్రధాన నాయకులు గైర్హాజరయ్యారు. దీనితో దిగువ పార్టీ శ్రేణులలో మరింత ఆందోళన నెలకొంది. ముందుగా మంత్రి వైకాపా నాయకులు వెంకట్రామిరెడ్డి ఇంటిలో నాయకులతో బేటీ అయి, పార్టీ అధిష్టానం నియమించిన మక్బూల్‌కు సహకరించి, గెలిపించాలని కోరారు. అలాగే త్వరలో కదిరిలో నిర్వహించే సామాజిక బస్సు యాత్రను జయప్రదం చేయాలన్నారు. అనంతరం మాజీ శాసన సభ్యులు డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి స్వగృహానికి చేరుకొని సుదీర్ఘంగా మంత్రి చర్చించారు. కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాలలో అభ్యర్థుల గెలుపుకు పాటు పడాలని విజ్ఞప్తి చేశారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని తన పరిధిలోని రెండు మండలాల్లో పర్యటించి గెలుపుకు దోహదపడుతానని కడపల మంత్రితో తెలిపారు.

**ఇదిలావుండగా...** వైకాపా నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్ ఇంటి వద్దకు మంత్రి చేరుకొని కలిసి కట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి విజయానికి పాటు పడాలని సూచించారు. అలాగే వైకాపా మైనార్టీ నాయకులు సాదత్‌అలీ ఖాన్ టికెట్ ఆశించి భంగ పడ్డాడు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ.. అసమ్మతిని వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు మంత్రిపెద్దిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో కదిరి పర్యటనలో ఉన్న మంత్రి సాదత్ అలీఖాన్ ఇంటికి చేరుకొని పార్టీలో

- **ఫలించని మంత్రి పెద్దిరెడ్డి చర్చలు**
- **సిట్టింగ్ ఎమ్మెల్యేతో పాటు ప్రధాన నాయకులు గైర్హాజర్**
- **మాజీ ఎమ్మెల్యే కడపలతో మంత్రి చర్చ**
- **పార్టీ గెలుపునకు కృషి చేయాలని విజ్ఞప్తి.. సానుకూలంగా స్పందించిన కడపల**

మిగతా 04 ▸▸



### సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో

# అరుదైన వైద్య చికిత్స

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలను చేసి రోగులకు పునర్జన్మను అందించారు. న్యూరో సర్జరీ విభాగం వైద్యులు ముగ్గురు రోగులకు శస్త్ర చికిత్సలను చేసి ఆరోగ్యాన్ని అందించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నల్లచెరువుకు చెందిన వెంకటరమణ ఈనెల 9వ తేదీన ఆసుపత్రిలో చేరగా అతనికి అదే రోజు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా శస్త్ర చికిత్సను నాలుగు లక్షల వ్యయంతో కూడిన దానిని ఉచితంగా చేశారు. బుక్కచెర్ల గ్రామానికి చెందిన సూర్య చారి ఈ నెల 9వ తేదీన అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాడు అతనికి మూడు లక్షల వ్యయంతో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యాన్ని అందించారు. కళ్యాణదుర్గం కు చెందిన మారక్క వెన్నెముక ఇబ్బందితో ఆసుపత్రిలో చేరగా ఆమెకు ఈనెల 10వ తేదీన కైఫో ప్లాస్టి సర్జరీ ద్వారా రెండున్నర లక్షల వ్యయంతో కూడిన వైద్యాన్ని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా అందించినట్లు వారు వెల్లడించారు. గత కొన్నేళ్లుగా అనంతపురంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా పేదలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా న్యూరో సర్జరీ విభాగం డాక్టర్ భాస్కర్ డాక్టర్ రవితేజ డాక్టర్ భాస్కర్ బాబులను ప్రత్యేకంగా అభినందించారు. వారికి తోడ్పాటు అందిస్తున్న పారామెడికల్ సిబ్బందికి కూడా కృతజ్ఞతలను తెలిపారు. పేదలకు సేవ చేయడంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు.



# మండలంలో వైసిపి ఆత్మీయ పలకరింపు

**ఎంపి తలారి రంగయ్యకు ఘన స్వాగతం**

కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్పి మండలంలో వైసీపీ ఆత్మీయపలకరింపు కార్యక్రమం శనివారం కన్నులపండుగ జరిగింది. మండల పరిధిలోని ఎనుములదొడ్డి, తేనగల్లు, కరిగానపల్లి పంచాయతీలలో జరిగిన వైసిపి ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య, వైసీపీ ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాజకీయ నాయకులు ఆనవాయితీగా ప్రారంభించే రుద్రంపల్లి నుండి ప్రారంభమైన ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో గ్రామ,గ్రామాన బాణసంచా పేలుస్తూ వైసిపి నాయకులకు ప్రజలు స్వాగతం పలికారు.

మిగతా 02 ▸▸



### సీఎం జగన్ పర్యటనకు

# పకడ్బందీ ఏర్పాట్లు

**అధికారులను ఆదేశించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**ఉరవకొండ ఇంచార్జ్ వై. విశ్వేశ్వరరెడ్డి, సీఎం కో ఆర్డినేటర్ తలసిల రఘురాంతో కలిసి ఏర్పాట్ల పరిశీలన**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఈ నెల 23న ఉరవకొండ నియోజకవర్గానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర అటవీ, విద్యుత్, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈనెల 23 వ తేదీ మంగళవారం ఉరవకొండకు రానున్నారు. 'వైఎస్సార్ ఆసరా' పథకం కింద డ్వాక్రా రుణాల మాఫీకి సంబంధించి నాలుగో విడత సొమ్మును

మిగతా 03 ▸▸

### గోనుగుంట్ల సూర్యనారాయణ నివాసంలో తేనేటి విందుకు హాజరైన పురంధేశ్వరి



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : అనంతపురం ఉరవకొండలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణకు హాజరయ్యేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురుందేశ్వరి శనివారం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తన నివాసానికి పురుందేశ్వరికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ధర్మవరం పట్టు వస్త్రమును పురందేశ్వరికి అందించారు.

### ఆలన పాలన కరువైన నల్లమాడ ఆర్టీసీ బస్టాండ్

05 పేజీలో

## సమస్యలను పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదు



రాయదుర్గం టౌన్ న్యూస్ :రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేసే వరకు ఈ పోరాటాన్ని ఆపబోమని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున తెలిపారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారానికి 40వ రోజుకు చేరుకుంది. 40వ రోజు సమ్మెలో భాగంగా రాయదుర్గం పట్టణం నందు స్థానిక వినాయక కూడలి నందు రాయదుర్గం గుమ్మగట్ట అంగన్వాడి కార్మికులు అరగంట పాటు రోడ్డుపై బైఠాయించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ అరగంట పాటు రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున మాట్లాడుతూ, 40 రోజులుగా అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం వీరి సమస్యల పట్ల పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తూ వీరికి తీరని ద్రోహం చేస్తోందని మండిపడ్డారు. అంగన్వాడీల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే అంగన్వాడి వర్కర్లు కూడా అంతే మొండిగా ఈ సమ్మెను కొనసాగిస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలపై సానుకూలంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 24వ తేదీన ఉరవకొండ పట్టణానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ, సిఐటియు నాయకులు మధు నాగరాజు శంకర్ భాష మరియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకులు మేరీ రాధమ్మ మరియు ఆయా మండలాల నాయకులు అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జవహర్ నవోదయ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశాలకు అర్హత పరీక్ష ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 34 పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా జరిగింది. ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 01.30 వరకు నవోదయ విద్యాలయ పరీక్షలు జరిగాయి. అర్హత పరీక్షకు 8857 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 4871 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను డీఈవో వి. నాగరాజు, ప్రభుత్వ పరీక్షలు సహా కమిషనర్ హెచ్. గోవింద నాయక్, డిప్యూటీ డిఈవో బి శ్రీనివాసరావులు తనిఖీ చేశారు.

## నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి ఉరేసుకుని ఆత్మహత్య

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని మారుతి లాడ్జ్ కాంప్లెక్స్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారి తన కార్యాలయంలో శనివారం ఉదయం ఉరేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారి వడ్డే పెద్దన్న(50) ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఉరవకొండ నియోజకవర్గం లోని కోడేరు మండలం కదదరకుంట గ్రామానికి చెందిన అతను 40 ఏళ్ల క్రితమే అనంతపురంకి వచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొన్నేళ్లుగా వ్యాపారం సాగక ఆర్థిక ఇబ్బందుల కారణంగా శనివారం ఉదయం ఇంటి నుంచి వచ్చేసిన అతను తన కార్యాలయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించారు. అతను మూడు పేజీల సూసైడ్ నోటును రాసినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడిని కిందికి దించి సూసైడ్ నోట్ ను స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక లావాదేవీలే కారణము లేక ఇతర ఏదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## హమాలి కాలనీలో వ్యక్తి మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని హమాలీ కాలనీలో వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం స్థానికులు గుర్తించారు. వెస్ట్ బెంగాల్ లోని కలకత్తా ప్రాంతానికి చెందిన రోహిత్ అలియాస్ రైసుద్దీన్ అని పోలీసులు నిర్ధారించారు. ప్లంబర్ గా విధులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతను అనంతపురం తదితర ప్రాంతాలలో పనులు చేసేవాడని తెలిపారు. అతను అనారోగ్య కారణంగా మృతి చెందాడని స్థానికులు అంటున్నారు. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి విచారణ చేస్తున్నట్లు వన్ టౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు.

## ఎస్కేయూలో అక్రమ నియామకాలను రద్దు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పరీక్షల విభాగంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ నియామకాలను రద్దు చేయాలని శనివారం ఎస్కే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ హుస్సేన్ రెడ్డిను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం కలసి వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయిస్వామి మాట్లాడుతూ యూనివర్సిటీలో అధికార పార్టీ నాయకులు సిఫారసు చేసిన వారికి అక్రమంగా ఉద్యోగాలు కల్పిస్తున్నారని తెలిపారు. యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ మాజీ అధ్యక్షుడు సిఫారసుతో పరీక్షల విభాగంలో కొంతమందికి ఉద్యోగాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలు కల్పించిన బాధ్యుల పైన తక్షణమే వారిని విధులనుండి తొలగించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో కంట్రోల్ ఎగ్జామినేషన్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న శ్రీరాములు నాయక్



విద్యార్థులను ఉద్యోగస్తులను అసభ్య పరిజాలంతో మాట్లాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఇదే యూనివర్సిటీలో వైస్ ఛాన్సర్ గా ఉన్న రామకృష్ణారెడ్డి కొంతమంది అధికార పార్టీకి సంబంధించిన నాయకులను దగ్గర పెట్టుకొని వారు యూనివర్సిటీలో రిటైర్డ్ అయినా కూడా వారు సిఫారసు చేసిన వారికే అక్రమంగా ప్రమోషన్లు ఉద్యోగాలు ఇచ్చి. నిజాయితీగా పని చేసే వారిని సస్పెండ్లు,మెమోలు ఇచ్చి వేదించారన్నారు. తక్షణమే ఈ అక్రమ నియామకాల పైన విచారణ చేసి బాధ్యుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో శనివారం 1984 లో స్థాపించిన నాటి నుంచి 2023 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ కేసీ హరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గుంతకల్ పట్టణంలో విద్యార్థుల అవసరాల దృష్ట్యా 1984 సంవత్సరంలో డిగ్రీ కళాశాల ప్రారంభించామన్నారు. నాటి నుంచి కళాశాల అంచెలంచెలుగా అభివృద్ధి చెంది, జిల్లాలోనే కళాశాల ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందన్నారు. 1984వ సంవత్సరంలో స్థాపించిన నాటి నుంచి నేటి వరకు డిగ్రీ విద్యను పూర్తి చేసి నేడు వివిధ రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు ఒక చోట కలిసి జీవిత అనుభవాలను పంచుకొనే అవకాశం లభించిందన్నారు. వేలాదిమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులగా తీర్చి దిద్దిన శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సూచనలు చేయాలని ఆయన కోరారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం వల్ల మానసిక ఉల్లాసం, స్నేహభావం పెరుగుతుందన్నారు. ఈరోజు మీ జీవితంలో మరో జ్ఞాపకంగా నిలిచిపోవాలని ఆయన కోరారు. ఎక్కడెక్కడో స్థిరపడిన తాము ఒకచోట కలవడం సంతోషకరమని కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం మర్చిపోలేని రోజు అని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థులు నాటి ఆ రోజులు సంగతులను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాటి మిత్రుల అపూర్వ కలయికతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. తాము చదివిన కళాశాలతో ఉన్న అనుభవాలను గుర్తుకు చేసుకొని కళాశాలలో



కలయ తిరిగారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగణాల నడుమ నాటి మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. విద్యార్థి దశలో తాము చేసిన చిలిపి చేష్టలు మరువలేని, విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్ లో బంధించుకున్నారు. పూర్వ విద్యార్థులు ఎవరెవరు ఎక్కడెక్కడ స్థిరపడ్డారో అడిగి తెలుసుకున్నారు. వారి కలయిక పండగ వాతావరణాన్ని తలపించింది. చాలా సంవత్సరముల తర్వాత స్నేహితులు భేటీ కావడంతో చదివిన నాటి జ్ఞాపకాలు మధురస్మృతులను స్మరించుకుంటూ సరదాగా గడిపారు తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులతో ముచ్చటించి వారితో పోటీలు దిగారు. ఉత్సాహంగా సాయంత్రం వరకు గడిపారు. పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్న విద్యార్థులు కళాశాలలో మరొకసారి సమావేశం అవుతామని నిర్ణయించుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి గోపాల్ కళాశాల అభివృద్ధిని వివరించారు. కళాశాలలో పూర్వ విద్యార్థులు తపాలా శాఖ ఆర్ఎంఎస్ సూపర్డెంట్ హరికృష్ణ ప్రసాద్, విజయ శేఖర్, అసిస్టెంట్ ఆఫీసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ బి. భాస్కర్ నాయక్ మరియు నాగ మల్లేష్, రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, విజయేంద్ర నాథ్ రెడ్డి ఆనాటి జ్ఞాపకాలను సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం సి బాలయ్య డాక్టర్ రామకృష్ణ నాయుడు, అసోసియేషన్ సెక్రటరీ కాజావలి, సభ్యులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ నటరాజ్, వనజ రామాంజనేయులు, ప్రజా సంబంధాల అధికారి బసెట్టి క్రిష్ణయ్య, ఏ.వో డాక్టర్ చంద్రశేఖర్, అధ్యాపకులు వెంకటరమణ, డాక్టర్ పి గోపి సూపరిండెంట్ రఘు పాల్గొన్నారు.

## మండలంలో వైసిపి ఆత్మీయ పలకరింపు

మొదటి పేజీ తరువాయి

పలు చోట్ల వైస్సార్, వాల్మీకి విగ్రహాలకు పూలమలాలు వేస్తూ ఆయా గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసిన తలారీ రంగయ్య మాట్లాడుతూ అనేక ప్రాంతాల్లో తిరిగి ప్రజల గురించి తెలుసుకున్న తాను ప్రజాసమస్యలపై నియోజకవర్గంలో ఉండి వాటి పరిష్కారానికి కృషిచేస్తానని, అందరం కలిసికట్టుగా పని చేసి వచ్చే ఎన్నికల్లో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, అనంతపురం ఎంపీలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని మరోసారి జగన్మోహన్రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి గా చేసుకుందామని పిలుపునిచ్చారు. వైసీపీ సీనియర్ నాయకులు కుందుర్పి మండల ఉపాధ్యక్షులు స్వర్గీయ బిజీ సోమనాథ్ ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి, పార్టీకి సైనికుడిగా పనిచేసిన సోమనాథ్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు. అనంతరం తెనగల్లు, కరిగానపల్లి గ్రామాల్లో జరిగిన ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాధాస్వామి, వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, మండల ఉపాధ్యక్షులు భీంరెడ్డి కోఆప్షన్స్ సభ్యులు ముజీవుల, సీనియర్ నేత మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు అతావుల, సచివాలయం మండల కన్వీనర్ రాము, సర్పంచులు మారుతీశ్వరి రామమూర్తి లలితా బొమ్మయ్య, వరలక్ష్మి వెంకటేష్, మహాదేవమ్మ, గోవిందమ్మా ఓబన్న, మమతధనంజయ, ప్రభాకర్, జగన్, గంగాధర మాజీ జెడ్పిటిసిలు ఈరన్న, రాజగోపాల్ మండలంలోని ఎంపీటీసీలు, స్టోర్ డీలర్లు అనేక మంది వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహప్రవేశంకు హాజరైన అస్మిత్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రం లోని కార్తీక్ ప్రవీణ్ కుమార్ నూతన గృహప్రవేశానికి శనివారం తాడిపత్రి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. నిర్మాణం చేసిన ప్రవీణ్ కుమార్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి, రుద్రం నాయుడు, ఎస్సీ సెల్ కన్వీనర్ గండికోట లక్ష్మణ్, పాము శెట్టి గోపి, తిరుపురం నీలకంఠ, విజయ స్కూల్ కరస్పాండెడ్ విశ్వనాథ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు వస్తే మా దృష్టికి తీసుకురండి: సీఐ

**యాడికి, మేజర్ న్యూస్ :** సమస్యలు వస్తే మా దృష్టికి తీసుకురావాలని సీఐ నాగార్జున రెడ్డి ప్రజలకు తెలిపారు. శనివారం మండల పరిధిలోని



రాయల్ చెరువు హరిజన కాలనీలోని గ్రామసభ నిర్వహించి సిఐ మాట్లాడుతూ ముఖ్యంగా ముఖ్యంగా మీకేమైనా సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని అంతేకాక యువతులు మిస్సింగ్ అయినా చిన్న పిల్లలు మిస్సింగ్ అయినా అక్కడ నేరం జరుగుతుందన్న అనుమానం ఉన్న ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలంటూ మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం జగన్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయనున్న బహిరంగ సభకు సంబంధించిన వేదిక ఇతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గౌతమి, ఎస్పీ అన్బురాజన్, ఉరవకొండ ఇంచార్జ్ వై. విశ్వేశ్వరరెడ్డి, సీఎం కో ఆర్డినేటర్ తలసిల రఘురాం, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిశీలించారు. భారత్ పెట్రోల్ బంకు సమీపంలో సభాస్థలిని, జూనియర్ కళాశాల మైదానంలో హెలీప్యాడ్‌ను ఎంపిక చేశారు. సెక్యూరిటీ జోన్‌పరంగా చూసుకుంటే ఇక్కడే అన్ని విధాలా బాగుందని అధికారులు నివేదించారు. అనంతరం డిగ్రీ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఐఐసీ చైర్ పర్సన్ మెట్టు గోవిందరెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీలు మంగమ్మ, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ, ఉన్నత విద్య మండలి సలహాదారులు ఆలూరు సాంబశివరెడ్డి,జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడో ఉత్స వాలు ముగింపు ఘనంగా జరిగాయని కళ్యాణ దుర్గం నియోజకవర్గం కోఆర్డినేటర్ చల్లా కిరణ్ చౌదరి ఈ సందర్భంగా తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలోని జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో శనివారం ముగింపు కార్యక్రమంలో భాగంగా గెలిచిన జట్లకు క్రీడా సామాగ్రిని అందజేయడం జరిగింది. బాలుర క్రికెట్ విభాగంలో ముద్దినాయన పల్లి జట్టు బాలికల క్రికెట్ విభాగంలో వడ్డే కాలనీకి చెందిన జట్టు బాలుర వాలీబాల్ విభాగంలో వడ్డే కాళ్లను జట్టు తదితర ప్రాంతాలకు చెందిన గెలుపొందిన జట్లకు క్రీడా సామాగ్రిని అందజేస్తూ అదేవిధంగా ఈ క్రీడా పోటీల్లో భాగంగా ముఖ్య అతిథులుగా హాజరైన మండల ఇంచార్జ్ ఎంపీడీవో బాలాజీ కళ్యాణదుర్గం మున్సిపల్ ఇంచార్జ కమిషనర్ అశ్వర్థ నారాయణ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ క్రీడారంగంలో మరింత అభివృద్ధిని సాధించేందుకు చదువుతోపాటు ఆట పోటీల్లో క్రీడా నైపుణ్యం చాటుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజగోపాల్, మురళి, సురేష్, ఆనంద్, నాగరాజు పని రాజు, శ్రీనివాసులు, వివిధ సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరం



రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయ దుర్గం పట్టణంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడలలో శనివారం ఫైనల్ మ్యాచ్ లో గెలుపొంది. నియోజకవర్గ స్థాయికి వెల్లిన క్రీడాకారులను అభినందిస్తూ ఉన్నత స్థాయికి వెళ్లాలని ప్రోత్సహిస్తూ గెలుపొందిన వారికి నాణ్యమైన క్రీడా కిట్లను రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మరియు ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వి.దివాకర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు గౌని లావణ్య, శారద దేవి, కో ఆప్షన్ మెంబర్ నజీర్, శ్రీనివాసులు, వైయస్ఆర్సిపి నాయకులు పోరాళ్ళు శివ, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్ఛార్జ్లు గౌని శ్రీరామరెడ్డి, నిజాముద్దీన్, తాడూరు కృష్ణమూర్తి, రామాంజనేయులు, తదితర నాయ కులు మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయంలో 21, 22వ తేదీ 300మంది సాధువులతో ప్రత్యేక భజనలు - ఆలయ పూజారి రఘు స్వామి

### భారీగా తరలివస్తున్న భజన బృందాలు, భక్తాదులు



డి హీరేహాళ్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఓబులాపురం చెక్పోస్ట్ వద్ద ప్రసిద్ధిగాంచిన మహాలక్ష్మి దేవాలయంలో ఈ నెల 21, 22వ తేదీన 300మంది సాధువులతో భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి రఘు స్వామి మేజర్ న్యూస్ కు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ అయోధ్య శ్రీ బాలారామ ప్రాణ ప్రతిష్టాపన నిర్వహించే సమయంలో మహాలక్ష్మి ఆలయంలో సాధువులచే భక్తిశ్రద్ధలతో హిందూ సాంప్రదాయం ప్రకారం మహాలక్ష్మి ఆలయంలో శ్రీరామ నామ స్మరణం మార్మోగే విధంగా సత్సంగం జరుగుతుందని, అనంతరం 300 మంది సాధువుల నుండి ఆధ్యాత్మిక భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి తెలిపారు. అనంతరం మహాలక్ష్మి దేవాలయం ప్రాంగణంలో గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించే కార్యక్రమం, దేశవ్యాప్తంగా 33 వేల కోట్ల దేవతల ఆశీర్వచనంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు దేవి ఆలయంలో ప్రతిదినం రెండు రాష్ట్రాల నుండి దేవాలయానికి వచ్చే భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా 21, 22వ తేదీల్లో మూడు రాష్ట్రాల నుండి వచ్చే భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్వామి తెలిపారు.

# జిల్లాలో కరువు సహాయక చర్యలు ఎక్కడ?

### - సీపీఐ నేత జాఫర్ ఆగ్రహం



కుందుర్పి, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో కరువు మండలాలు ప్రకటించిన ఎక్కడా కూడా ప్రభుత్వం కరువు సహాయక చర్యలు ఎందుకు చేపట్టలేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కుందుర్తిలో సిపిఐ మండల కార్యదర్శి శివలింగ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం కార్యదర్శి గోపాల్ తో కలిసి ముఖ్య అతిథులుగా జాఫర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వెనుకబడి అనంతపురం జిల్లాలో ప్రజలు కరువుకోరలో కొట్టుమిట్టాడుతుంటే కరువు మండలంగా ప్రకటించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం సహాయక చర్యలు ఎందుకు చేపట్టడం లేదన్నారు. అనేక ప్రాంతాల్లో పంటలు పెట్టుకున్న రైతులకు నీళ్లు లేక కొన్నిచోట్ల కొన్ని చోట్ల విద్యుత్ సమస్యతో పంటలో ఎండిపోయి రైతన్నలు అల్లాడిపోతున్నారన్నారు. అనేక మంది అనంతపురం జిల్లా రైతులు కర్ణాటక రాష్ట్ర రాజధానిలో వలస కూలీలుగా మారి వారి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. బిజెపి తనస్వలాభం కోసం పుల్వామాదాడులు అడ్డం పెట్టుకొని రెండోసారి అధికారం లోకి వచ్చిందని, రామమందిరాన్ని అడ్డం పెట్టుకుని మూడవసారి అధికారంలోకి రావడానికి ఎన్నికల్లో పాల్గొనడం అనేది రాజ్యాంగ విరుద్ధమైనచర్య అని అన్నారు. కళ్యాణదుర్గం నుంచి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు నీళ్లు ఇస్తామన్నమంత్రి ప్రజలను నట్టేట ముంచిందన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకాసహాయ కార్యదర్శులు వై గోపాల్, నరసింహులు, సీనియర్ నాయకులు హరిదాసులు, గోపాల్, యువనాయకుడు రఘువీర, మండలసహాయ కార్యదర్శిలు, రాందాసు, ఈరన్న, సమూల్, మహేష్, మధు, నాగభూషణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి

వివిధ అంశా లపై ఈఆర్ఓలతో శనివారం మూడవ విడత జిల్లాకు విచ్చేసిన ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ గాయత్రి దేవి తదితరు లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎలక్టోరల్ పాపులేషన్ రేషియో, జెండర్ రేషియో గురించి రోల్ అబ్జర్వర్ ఆరా తీశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన ఫిర్యాదులు పరిష్కరిం చారా, ఫిర్యాదులను విచారణ చేసి నిజమైనవి అని తేలితే తుది ఓటర్ల జాబితాలో తొలగించారా లేదా, తదితర అంశాలపై ఆరా తీశారు. క్లయిమ్స్ పరిష్కా రానికి సంబంధించిన రిపోర్ట్ లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ క్లయిమ్లను పరిష్కరించే క్రమంలో అత్యంత అప్రమ త్తంగా వ్యవహరిం చాలన్నారు. అనవసరమైన ఫిర్యాదులకు తావివ్వకుండా గతేడాది డిసెంబర్ 9వ తేదీ వరకు వచ్చిన క్లైములు, డిసెంబర్ 10వ తేదీ నుంచి వచ్చిన ఫిర్యాదులను పారదర్శకంగా పరిశీలించాలన్నారు. ఎన్నికల కమీషన్ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల తుది జాబితాను ఈనెల 22వ తేదీన బూత్ స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రచురణ జరగాలన్నారు. అదే రోజు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి రెండు సెట్ల ఓటర్ల జాబితాను అందజేయాలని ఆదేశించారు. ప్రతి అంశంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సమాచారం అందజేయాలన్నారు. ఓటర్లకు ఇబ్బంది కాకుండా ఒకే లొకేషన్ లో నాలుగుకు మించి పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయరాదని, ఇందుకు సంబంధించి సమగ్రమైన నివేదికను తయారు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 25వ తేదీన నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవంపై ఆరా తీశారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణిసుస్మిత, ఈఆర్ఓలు సుధారాణి, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, కరుణకుమారి, వెంకటనారాయణమ్మ, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి తీరుపై ఎమ్మెల్యే కేశవ్ ఆగ్రహం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అంగన్వాడీల పట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోలీసులు ప్రవర్తించిన తీరు ఆక్షేపనీయమని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. శనివారం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకున్న అంగన్వాడీలను పోలీసులు నిలువరించి తోసేయడంతో పలువురికి గాయాలయ్యాయి. ఎమ్మెల్యే కేశవ్ వారి సమ్మె శిబిరానికి వచ్చి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలు పట్ల మంత్రి పెద్ది రెడ్డి తీరు, పోలీసులు వారిపై దురుసుగా ప్రవర్తించడం పట్ల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు 5మందికి అవకాశం కల్పిస్తామన్న పోలీసులు వారిని పట్టించుకోకుండా మంత్రి వెళ్లిపోయే క్రమంలో అంగన్వాడీలు ఒక్కసారిగా కాన్వాయ్‌ను అడ్డుకునే పరిస్థితి నెలకొందన్నారు. 40రోజులుగా తమ డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీలకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణమైన మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. అంగన్వాడీలకు ఒకేసారి రూ.4వేల వేతనం పెంచిన ఘనత చంద్రబాబుదేనని గుర్తు చేశారు. పాలకులకు తమ డిమాండ్లు చెప్పుకునే హక్కు అంగన్వాడీలకు లేదా అని ఆయన ప్రశ్నించారు. దాడి చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడం వారి ఉద్దేశం కాదని, కిందికి దిగి వారిని సముదాయించే తీరిక మంత్రి పెద్దిరెడ్డికి లేకపోవడం దుర్మార్గమని విమర్శించారు. చాలా మందికి గాయలయ్యాయని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. గాయాలైన పలువురి బాధితులను పరామర్శించారు. ఇచ్చిన హామీ నెరవేర్చకుండా వారిపై ఎస్మా ప్రయోగించడం, అంగన్వాడీలకు నోటీసులు ఇచ్చి బయపెట్టడం సరికాదని వైకాపా ప్రభుత్వానికి అంగన్వాడీల ఉరుసు తగులుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ వెంబడి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదు

### - సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్.లోకేష్



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేసే వరకు ఈ పోరాటాన్ని ఆపబోమని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారానికి 40వ రోజుకు చేరుకుంది. 40వ రోజు సమ్మెలో భాగంగా డి హీరేహాల్ మండల కేంద్రంలో జాతీయ రహదారిని దిగ్బంధించడం జరిగింది. అంగన్వాడి కార్మికులు అరగంట పాటు రోడ్డుపై బైఠాయించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ అరగంట పాటు రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్ లోకేష్ మాట్లాడుతూ 40 రోజులుగా అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం వీరి సమస్యల పట్ల పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తూ వీరికి తీరని ద్రోహం చేస్తోందని మండిపడ్డారు. అంగన్వాడీల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే అంగన్వాడి వర్కర్లు కూడా అంతే మొండిగా ఈ సమ్మెను కొనసాగిస్తా రని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలపై సానుకూలంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 24వ తేదీన ఉరవకొండ పట్టణానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున హమాలి యూనియన్ అధ్యక్షులు పెద్దన్న, అమాలి సభ్యులు మల్లేష్, ఎర్రిస్వామి, గోవింద, కృష్ణ సభ్యులు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకులు పి గోవిందమ్మ రూప, లలితమ్మ, అనురాధ మరియు అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# రాప్తాడులో సీనియర్ త్రోబాల్ పురుషుల, మహిళల జట్టు ఎంపిక

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాప్తాడు క్రీడ మైదానంలో సీనియర్ త్రో బాల్ పురుషుల మహిళల జిల్లా జట్ల



ఎంపికలు జిల్లా త్రోబల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు అసోసియేషన్ కార్యదర్శి రవికుమార్, పిడిలు ఎన్ కేశవ మూర్తి, రాజశేఖర్ రెడ్డి,బి.ప్రభాకర్ తెలియజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముక్కోటి అంబికా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ డంపెట్ల శివ గారు హాజరై క్రీడాకారులను ఆశీర్వదించారు.ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27 నుండి బత్తలపల్లి లో జరగబోయే కీ. శే .పవన్ కుమార్ రెడ్డి మెమోరియల్ రాష్ట్ర స్థాయి సీనియర్ త్రో బాల్ (పురుషుల,మహిళల) క్రీడా పోటీలలో పాల్గొంటారని వారు తెలియజేశారు. ఇందులో రాప్తాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు నరసింహ ,అంజలి,నవ్య,హేమలత,భవిత,పవిత్ర,ఇందు,పూజనందిని ఎంపికయ్యారని వారు తెలియజేశారు.పాల్గొన్న క్రీడాకారులందరికీ సీనియర్ ఖోఖో క్రీడాకారుడు ఆదినారాయణ భోజన సదుపాయం అందించారు.ఈ కార్యక్రమంలో త్రో బాల్ సంఘ సభ్యులు శివ,శివకుమార్, రాజు,నాగేష్,చైతు,తరుణ్ మొ.వారు పాల్గొన్నారు.

# కదిరి అధికార పార్టీలో చల్లారని అసమ్మతి.!





మొదటి పేజీ తరువాయి

సముచిత స్థానం కల్పిస్తామని మక్బూల్ అహ్మద్‌కు గెలుపుకు దోహదపడాలని కోరారు. మంత్రి అక్కడి నుండి పుంగనూరుకు బయలుదేరారు. కార్యక్రమంలో సమన్వయకర్త మక్బూల్ అహ్మద్, మాజీ మంత్రి మహ్మద్ షాకీర్, వైకాపా సిఈసి సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి వెంకట్రామిరెడ్డి, నౌషాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### సిట్టింగ్ ఎమ్మెల్యేతో పాటు ప్రధాన నాయకులు గైర్హాజరు :

కదిరిలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన ఉందన్న విషయం ముందస్తు తెలుసుకొన్న ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దారెడ్డి ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లు సమాచారం. మరికొందరు ప్రజా ప్రతినిధులు, ప్రధాన నాయకులు గైర్హాజరయ్యారు. మొదటి నుంచి పార్టీ అభ్యర్థిని మార్చాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ పార్టీ అధిష్టానం పట్టించుకోలేదని, కష్టపడని వారిని కాదని, ఇతరులకు టికెట్ కేటాయించడంతోనే మంత్రి పర్యటనకు ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులు దూరమైనట్లు సమాచారం.

### రూ.50వేలు

# ఆర్థిక సాయం అందిస్తూ..

## ఎల్ఓసి ద్వారా ప్రభుత్వం నుండి రూ.5లక్షల చెక్కును అందించిన ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం మల్లేనపల్లి గ్రామానికి చెందిన దళిత రాజేష్ ( ఎన్ఆర్ఈజీఎస్ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ) గత వారంలో బ్రెయిన్ లో బ్లడ్ ఫ్లాట్ కావడంతో కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి ఆరోజు డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు నందు ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించడం జరిగింది ఇందులో భాగంగా శనివారం హైదరాబాదు నందు ప్రైవేట్ ఆసుపత్రి దగ్గరికి వెళ్లి దళిత రాజేష్ ను పరామర్శిస్తూ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటూ మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అధైర్య పడకండి మీకు తోడుగా మేముంటాం అంటూ భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కార్యాలయం నుండి ఎల్ఓసి ద్వారా 5 లక్షల రూపాయలు చెక్కును అందించారు. వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

## - వక్తల పిలుపు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రజల కోసం వికసిత్ భారత్ ద్వారా అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తులు పేర్కొన్నారు. శనివారం మహాంతపురం, బెస్తరపల్లి గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచులు మసాలాజగన్, మమత ధనంజయ అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యం అతిథులుగా ఎంపీడీఓ లక్ష్మీనరసింహ హాజరైయ్యారు. ఆయా గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా పంపబడిన వ్యాను ద్వారా కేంద్ర ప్రభుత్వ అమలు చేసే పథకాలు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమన్వయంతో చేపట్టిన పథకాల గురించి ప్రజలకు చిత్ర ప్రదర్శన ద్వారా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా 400 పైగా పథకాలు అందిస్తుదని, ముఖ్యంగా 17 పథకాల ద్వారా దేశంలోని కోట్లాదిమందికి లబ్ధిచేకూరే లాగా పథకాల అమలవుతున్నాయని, ఉపాధి హామీపథకం, పీఎం కిసాన్ యోజన, ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ యోజన, విశ్వకర్మయోజన, పోషక అభియాన్, ఉజ్వల యోజన, పీఎం ఆవాస్



యోజన, అటల్ పెన్షన్ యోజనపథకాల ద్వారా ప్రజలకు అందేసేవలు తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకలు పథకాలకు లబ్ధి చేకూర్చాలని ఆశయంతో ప్రభుత్వాలు కృషిని కొనియాడారు. ఐదులక్షల వరకు ఉచితవైద్య సహాయం కోసం దేశవ్యాప్తంగా ఉన్నవైద్యశాలల ద్వారా ఉచిత వైద్యం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. డ్రోన్ ద్వారా ఎరువులు, క్రిమిసంహారక మందులు చల్లే విధానాన్ని అగ్రికల్చర్ అధికారి మహేష్ డెమో చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కవిత, మెడికల్ ఆఫీసర్లు జమీలబేగం, సత్యనారాయణ, ఏఈ దీపిక ఎఫ్ఎల్ఓ విజయ్ కుమార్, బ్యాంక్సిబ్బంది, జిల్లానేత ఆదినారాయణ, మండల అధ్యక్షుడు సజ్జల వెంకటేష్, గంగాధర్ పంచాయతి కార్యదర్సులు హరీష్, రఘు సచివాలయ సిబ్బంది. ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# రూ. 2 కోట్ల వ్యయంతో నూతన సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని నగరూరు గ్రామం వద్ద నూతనంగా రెండు కోట్ల వ్యయంతో 33 బార్ 11 కేవీ విద్యుత్ సబ్స్ స్టేషన్ శనివారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు, వీటివల్ల నగరూరు భోగాల కట్ట కోనాపురం రావణుడికి పుప్పాల వెంకన్న పల్లి తాండ గ్రామాలకు విద్యుత్ సమస్య తీరుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సబ్ స్టేషన్ వల్ల వ్యవసాయ రైతులకు కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ట్రాన్స్కో డి రాజకుమార్ తోపాటు వైసీపీ నాయకులు ట్రాన్స్కో ఏడి రఘు, భోగాల కట్ట బ్రహ్మానందరెడ్డి, రమేష్, బాబు, పంచకట్టు వెంకట రాముడు, ట్రిపుల్ శంకర్ తోపాటు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# పామిడిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు 2024 లో అధికారం వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజలకు ఇచ్చే పథకాల గురించి వివరించాలని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పేరుతో ప్రతి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలని ఆదేశించారు. అందులో భాగంగానే పామిడి పట్టణంలో ఆరు ఏడు వార్డులలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు గడపగడపకు తిరుగుతూ అధికారం వచ్చిన వెంటనే విద్యార్థులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు, మహిళలకు ఉచిత సిలిండర్లు, అమ్మకు వందనం పేరుతో సంవత్సరానికి 20000 రూపాయలు, ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి సాయం గా 20 వేల రూపాయలు ఇస్తానని చెప్పి మాట తప్పకుండా ఇచ్చే నాయకుడు మన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పని చేస్తున్నటువంటి జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ ఈసారి కూటమితో ముందుకెళితే ఎలాగైనా ఓటు చీల్కుండా జగన్ రెడ్డి ఇంటికి పంపడమే లక్ష్యంగా పెట్టుకున్నారు ఏది ఏమైనా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పర రామాంజనేయులు, కన్వీనర్లు జింకల రామకృష్ణ, ధనుంజయ, ప్రధాన కార్యదర్శి వడ్డే శివ, మూడో వార్డు సూరి, యుగంధర్, దాదు మస్తాన్, జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఉరవకొండను అభివృద్ధి చేస్తాం : యువనేత ప్రణయ్ రెడ్డి

## రాయంపల్లి సర్కిల్ వద్ద హైమాస్క్ లైట్లు ప్రారంభించిన సర్పంచ్ లలిత, యువనేత



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాజకీయాలకు అతీతంగా ఉరవకొండను అభివృద్ధి చేస్తామని వైస్సార్సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి అన్నారు. ఉరవకొండ పట్టణ శివారులో రాయంపల్లి సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన హైమాక్స్ లైట్లును శనివారం సాయంత్రం యువనేత వై.ప్రణయ్ రెడ్డి సర్పంచ్ లలిత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తూ.. అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రమ్మ, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, ఈఓ గౌస్, వార్డు సభ్యులు మల్లికార్జున, వాసుదేవుడు, ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేష్, స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకున్న అంగన్వాడీలు

## ఉరవకొండలో ఉద్రిక్తత... అరగంటకు పైగా మంత్రి పెద్దిరెడ్డికి నిరసన సెగ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండలో ఉద్రిక్త పరిస్థితి శనివారం నెలకొంది. జిల్లా ఇన్చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వాహన శ్రేణిని అంగన్వాడీ లు అడ్డుకున్నారు. ఈ నెల 23 న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉరవకొండ పర్యటన నేపథ్యంలో సభాస్థలి ఏర్పాట్ల పరిశీలన కు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇక్కడికి వచ్చారు. ఏర్పాట్ల పరిశీలన లో బాగంగా రోడ్డు మార్గాన వెళుతున్న మంత్రి కాన్వాయ్ నీ అక్కడే శిబిరం వద్ద ఉన్న అంగన్వాడీ లు రోడ్డుకు అడ్డంగా నిలబడి ఆపేయడం తో మంత్రికి నిరసన సెగ తగిలింది. మంత్రి కాన్వాయ్ నీ అడ్డుకున్న అగన్వాడీలు అరగంటకు పైగా ఆయన వాహన శ్రేణిని ఆపేసి తమ నిరసన వ్యక్తం చేశారు.సుమారు అరగంట కు పైగా మంత్రి రోడ్డు పై ఉండి పోవడంతో అక్కడ వాహన రాకపోకలు స్తంభించి పోయాయి. దీంతో పోలీసులు కర్కశంగా ప్రవర్తించి అంగానివాడీ లను రోడ్డు మీద నుంచి పక్కకు ఈడ్చి పడేశారు.దీంతో పలువురికి గాయాలయ్యాయి. అంగావాడీలను అడ్డు తొలగించేందుకు పోలీసులు వారి చుట్టూ తాడుతో తోసేయడంతో కొందరు స్పృహ కోల్పోయి సొమ్ము సిల్లి కిందికి పడిపోయారు. తోటి కార్యకర్తలు బాధితులను పక్కకు తీసుకెళ్లి వారికి సపర్యలు చేశారు. తీవ్ర ఉద్రిక్తత నడుమ పోలీసులు మంత్రి కాన్వాయిని ముందుకు పంపారు. ఇంత జరిగినా మంత్రి కనీసం కిందికి దిగి వారిని సముదా ఇంచే పాపానపోలేదు అని ఆగన్వాడీలు వాపోయారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై శాఖల వారీగా సమీక్షించిన ఎమ్మెల్యే

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ కదిరి మండలం కార్యాలయంలో శనివారం ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావే శాన్ని నిర్వహించారు. మండల స్థాయి సర్వ సభ్య సమావేశంలో ఎంఎల్ఏ డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే మండల వ్యాప్తంగా గల ప్రభుత్వ అధికారులతో మండలంలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ద్వారా మంజూరైన నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో వేస్తున్న రోడ్లు ఏ స్థాయిలో ఉన్నాయో, ఇప్పటివరకు పూర్తి అయిన పనులకు బిల్లులు ఎంత వరకు వచ్చాయన్న దానిపై అడిగి తెలుసు కున్నారు. ఇప్పటి వరకు ప్రారంభం కానటువంటి రోడ్ల జాబితాలను కనుగొని త్వరగా పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమా లను పూర్తిస్థాయిలో ప్రజలకు అందించే విధంగా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అంజనప్ప, జడ్పీటీసీ రాధబాయి, ఎంపీటీసీలు, సర్పం చులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నాడు నేడు నిర్మాణాలను వేగవంతం చేయండి : డిఈఓ

అగళి మేజర్ న్యూస్ : అగళిలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో రెండో దశ నాడు నేడు పనులను అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డీ ఈ ఓ మీనాక్షి అధికారులను ఆదేశిం చారు. శనివారం కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా విచ్చేసి నాడు నేడు క్రింద చేపట్టిన గదుల నిర్మాణాలను డీఈవో సమీక్షించారు. కేజీబీవీ పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి నాడు నేడు -2 క్రింద సుమారు రూ.96 లక్షల నిధులను కేటాయించారు. ఇందులో ఇప్పటివరకు 24 లక్షల రూపాయలు ఖర్చు చేశారు కాంట్రాక్టర్ తో సమన్వయం కొరవడినందున గదుల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని దీనికి తోడు నిధుల కొరతతో అక్కడికక్కడే పనులు నిలిచిపోయినట్లు అధికారులు డి ఈ ఓ కు సమస్యను వివరించారు. ఇందుకు స్పందించిన డిఇఓ వెంటనే స్పందించి తక్షణమే రూ.3.50లక్షలు నిధులను సమకూర్చారు. యుద్ధ ప్రాతిపదికన మిగిలిన పనులను పూర్తిచేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం 8వ తరగతి చదువుతున్న 37 మంది విద్యార్థినీలకు ట్యాబ్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఈఓ మీనాక్షి, ఎస్ఓ నాగరత్నమ్మ, ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభిజిత్ ఉన్నారు.



## సోమందేపల్లిలో శ్రీరాముని, ఆంజనేయుని ఫ్లెక్సీలు ఏర్పాటు

పరిగి, మేజర్ న్యూస్ : అయోధ్యలో రామ మందిరం ప్రారంభం సందర్భంగా సోమందే పల్లిలోని వాల్మికి సర్కిల్, ఆంజనేయస్వామి గుడి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, వైఎస్సార్ సర్కిల్, కొత్తపల్లి క్రాస్‌లలో రాముడు, ఆంజనే యుడి ఫ్లెక్సీలను సోమందేపల్లి విశ్వహిందు పరిషత్ సమితి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డా కృష్ణమోహన్, పామిశెట్టి గోపి, హేడ్ మాస్టర్ రామకృష్ణ, సుధీర్ రెడ్డి, లక్ష్మికాంత్, ఆది, మహేష్,శివా,రామాంజి, గుడురు నాగరాజు, సురేష్, సాంబా, అశోక్, మనోహర్ తదితరులు ఈ ఫ్లెక్సీల ఎర్పాటులో పాటు పడ్డారు.



## కులగణన సర్వే వేగవంతంగా చేయండి

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని కులగణన సర్వేను వేగవంతంగా చేయాలని ఎంపీడీఓ ఆజాద్, ఈఓఆర్డీ కృష్ణప్ప సూచించారు. శనివారం రొళ్ల సచివాలయం పరిధిలో మండలం కేంద్రంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు చేపట్టిన సర్వేను పర్యవేక్షణ చేశారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ప్రజలకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందించడానికి ఈ సర్వే ఉపయోగ పడుతుందాన్నారు.ఈ సర్వే ప్రక్రియ 10 రోజుల పాటు జరుగుతుంది. ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద ఉంటూ తమ పూర్తి వివరాలను తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# ఓటర్ల తుది జాబితాపై సమీక్ష

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** 2024 తుది ఓటర్ల జాబితాపై జిల్లా ప్రత్యేక పరిశీలక అధికారి మురళీధర్ రెడ్డి శనివారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 22న ఓటర్ల జాబితా పూర్తి కానున్న నేపథ్యంలో వివిధ అంశాలపై కులకుశంగా చర్చించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, ధర్మవరం ఆర్డీవో రమేష్ రెడ్డి, ఆయా నియోజకవర్గాల తాసిల్దారులు, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీధర్ రెడ్డి జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాల గురించి అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలపై వివరించారు. జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలు గుర్తించడం జరిగిందని, పట్టణ స్థాయిలో 367, గ్రామస్థాయిలో 1194 ఏర్పాటయ్యాయన్నారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి సగటున 891 మంది ఓటర్లు ఉన్నారని, 2011 జనాభా ప్రకారం ఈపి రేషియో 997 కాగా 2024 ముసాయిదా జాబితా ప్రకారం జనవరి 12వ తేదీ నాటికి ఈపీ రేషియో 1004 దాకా ఉందన్నారు. జిల్లాలో స్త్రీ, పురుష నిష్పత్తి 995 ఉండగా ఇందులో ఎక్కువగా కదిరి 1013, ధర్మవరం 1008,పుట్టపర్తి 1007 శాతం ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 13,91,628 ఓటర్లు ఉన్నారని,ఇందులో స్త్రీలు 6,97,119, పురుష ఓటర్లు 6,94,446 మంది, ట్రాన్స్ జెండర్స్ 63 మంది దాకా ఉన్నారన్నారు. 2011 జనాభా ప్రకారం రేషియో 17,22 ,018 కాగా 2024 వరకు 19,24,847 దాకా పెరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ తుది జాబితా తయారు చేయడం పట్ల తీసుకున్న చర్యలు చాలా సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతి వచ్చిన తర్వాత గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా వారికి సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.


సమీక్షలో మాట్లాడుతున్న ప్రత్యేక పరిశీలన అధికారి

# ఆలన పాలన కరువైన నల్లమాడ ఆర్టీసీ బస్టాండ్

- బిచ్చగాళ్లకు నిలయంగా మారిన వైనం
- పెచ్చులూడినా మరమ్మతులు చేయని దుస్థితి

నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం అతి సమీపంలో ఉన్న నల్లమాడ మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ సమస్యల వలయంగా మారి ప్రయాణికులు నిలుచుకోవడానికి సైతం భయ భ్రాం తులకు గురవు తున్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలంతా దుర్గంధ భరితంగా మారి చెత్తచెదారంతో నిండిపోయి సమస్యల వలయంలో చిక్కు కుంది. అంతేకాకుండా బస్టాండ్ ప్రాంతంలోకి ఆర్టీసీ బస్సులు రాక పోవడం మరింత అద్వాన స్థితికి చేరు కోవడానికి కారణ మవుతోంది. బస్టాండు లో సరైన వసతులు లేకపోవడం చేత ప్రయాణికులు సైతం ఊరు నడిబొడ్డనే ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంటుంది ఇదిలా ఉండగా ఊరి నడి బొడ్డున ఉన్న బస్టాం డులో ప్రయాణికులు అంగళ్ళ ముందు నిలుచుకున్నప్పుడు చీత్కారాలుకుగురి కావలసిన దుస్థితి కూడా నెలకొంది. ఎన్నో ఏళ్లుగా బస్టాండ్ పాడై పోవడంతో ఇళ్లలోంచి వచ్చే మురికి నీటిని వ్యర్థ పదార్థాలను సైతం బస్టాండ్ లోని వదిలి వేయడంతో చెత్త దిబ్బల్లాగా మారిపోయింది. సత్య సాయి జిల్లా కేంద్రం అయినప్పటి నుంచి నల్లమాడ మీదనే బస్సు లు రాకపోకలు కొనసాగించడం జరుగుతోంది ఇప్పటి కైనా ఉన్నతాధికారులు స్పందించి పాడబడ్డ బస్టాండ్ ను మరమ్మ తులు చేసి వినియో గంలోకి తీసుకు రావాలని అదేవిధంగా బస్టాండ్ లోకి బస్సులు రాకపోకులను కొనసా గించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ క్రమంలోనే జిల్లా కేంద్రానికి వెళ్లే సత్య సాయి భక్తులకు నిత్యం కార్యాలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం ఎక్స్ప్రెస్ సర్వీస్ లో ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# ఆర్టీసీ సిబ్బంది రహదారి భద్రత నియమాలు పాటించాలి..

- మధుసూదన్ జిల్లా ప్రజా రవాణా అధికారి

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆర్టీసీలో పని చేస్తున్న డ్రైవర్లు రహదారి భద్రత నియమాలు పాటించి సురక్షితమైన ప్రయాణం చేయాలని జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో జిల్లాలోని డిపో మేనేజర్లు ట్రాఫిక్ గ్యారేజీ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా డిపోలలో పనిచేస్తున్న సిబ్బందికి రావాల్సిన అలవెన్సులు వార్షిక ఇంక్రిమెంట్లు ఏ ఏ ఎస్ 6.12 18 సంవత్సరాల ఇంక్రిమెంట్లు గ్రాడ్యుటి చెల్లింపుల గురించి డిపోల వారీగా ఆయన సమీక్షించారు. జిల్లాలోని అర్హులైన 1382 ఉద్యోగులకు గాను 1300 ఉద్యోగులకు వార్షిక ఇంక్రిమెంట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన 804 మంది ఉద్యోగులకు బకాయిలు సకాలంలో చెల్లించడం జరిగిందన్నారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రహదారి నియమాలను పాటిస్తూ అప్రమత్తంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదా లు నివారించవచ్చని ప్రత్యేకంగా డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకొని బస్సులను నడపాలని ఆయన సూచించారు. జిల్లాలోని అన్ని డిపోలలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలు నిర్వహించి తగిన అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.



## నూతన సచివాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని వెంకట్ రెడ్డి పల్లి గ్రామం నందు నూతనంగా నిర్మించిన సచివాలయం, హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రం భవనాలను శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు

**- మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్ట చర్యలను చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి ,మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని 30 వ వార్డు దుర్గా నగర్ లో లక్ష్మీ అనే మహిళకు రెండు లక్షల 42వేల రూపాయలతో పేపర్ ప్లేట్స్ యంత్రమును బ్యాంకు లోన్ ద్వారా కొనుగోలు చేయించారు. మెప్మా ద్వారా 39000 సబ్సిడీ అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఈ తయారీ కేంద్రం గదిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం చైర్మన్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల జీవనోపాధి కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని, మహిళలుగా అన్ని రంగాలలో ముందంజలో ఉండేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అని తెలిపారు. గ్రూపులో ఉన్న మెంబర్ లక్ష్మి ఇటీవలే విజయవాడకు వెళ్లి రెండు రోజుల శిక్షణ కూడా ఈ యంత్రంపై పొందడం జరిగిందని తెలిపారు. ఈ పేపర్ ప్లేట్స్ తయారీ వల్ల పట్టణ గ్రామీణ ప్రాంతాలలోకి విక్రయాలు చేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమాదేవి, టౌన్ మెషిన్ కోఆర్డినేటర్ వెంకటేశు, అనంతలక్ష్మి పట్టణ అధ్యక్షురాలు కాంతమ్మ, ఆర్పీలు, సి ఓ లు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసు నిందితుడు అరెస్ట్ : సీఐ





**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దొరిగల్లు ఘాట్ రోడ్డు సమీపాన గల అటవీ ప్రాంతంలో మంగళ వారం జరిగిన లక్ష్మీదేవి హత్య కేసులో నింది తుడు ఆదినారా యణను శనివారం రాళ్ల అనంతపురం క్రాస్ వద్ద అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు సిఐ యతేంద్ర విలేక రుల సమావేశంలో తెలిపారు. కేసుకు సంబంధించి సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బత్తల పల్లి మండలం ఎం. చెర్లోపల్లి చెందిన చెరు కూరి ఆదినారాయణ ధర్మవరం పట్టణంలో టీ హొటల్ ద్వారా జీవనం సాగించేవా డని, అనంతపురం రామ్ నగర్ కు చెందిన లక్ష్మీదేవి చిట్టీలు వేసుకుంటూ జీవనం సాగించే వారు. ఈమె తో నాలుగు సంవ త్సరాల క్రితం ఏర్పడిన పరిచయం ద్వారా ఆమె అవసరాల నిమిత్తం ఐదు లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చాడని, ఈ నేప థ్యంలో వారు ఇరువు రు మధ్య సానిహిత్యం పెరిగి అక్రమ సంబం ధం ఏర్పడిందన్నారు. అదే సమయంలో మృతురాలు అనంతపురం పట్ట ణానికి చెందిన విశ్వ నాథ అనే వ్యక్తితో చెనువుగా ఉంటున్న విషయం తెలుసుకొని తాను ఇచ్చిన సొమ్ము తిరిగి ఇవ్వాలని ఒత్తిడి తేవడంతో తన సొ మ్ములు చెల్లించకపోగా తనను దూరం పెట్టడం భరించలేక కక్ష పెంచు కొని, ఆమెను అంతం చేయా లన్న ఆలోచ నతో ఆమెకు మాయ మాటలు చెప్పి ఆమె స్కూటర్లో ముదిగుబ్బ మండలం దొరిగల్లు ఘాట్ రోడ్డు నుండి తిమ్మా నాయన పాలెం వెళ్లే అటవీ ప్రాంతానికి తీసుకొని వెళ్లి మద్యం తాగించి ఆమె చీర కొంగుతో గొంతు నులి మి హత్య చేసి అక్కడే పడవేసి పోయాడ న్నారు. మృతురాలు కనిపించకపోవడంతో ఆమె రెండవ కుమార్తె నందిని నిందితుడిని నిలదీయడంతో హత్య విషయాన్ని, సంఘటన జరిగిన ప్రాంతాన్ని ఆమెకు తెలపడంతో అతను చెప్పిన ప్రకారం లక్ష్మీదేవి కుటుంబ స భ్యులు సంఘటన ప్రాంతంలో వేతకగా అక్కడ పడి ఉన్న శవాన్ని గుర్తించార న్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిం దన్నారు. శనివారం తమ కందిన సమా చారం మేరకు క్రాసు వద్ద గల నిందితుడిని అదుపులోకి తీసుకొని, అతను వినియోగించిన స్కూటర్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

# ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో

## వైసీపీలోకి చేరిక



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** లోని నాగారెడ్డిపల్లి కి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ గంగన్న ఇతర నాయకులు శనివారం ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపిలోకి చేరారు పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ తో పాటు ఇతర కార్యకర్త లకు ఎమ్మెల్యే కండు వాలు కప్పి ఆహ్వానిం చారు. ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే సూచిం చినట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని కోర్టు ప్రాంగ ణంలో అధ్యక్షుడు లింగాల ఆధ్వర్యంలో ఉచిత మెగా గుండె వైద్య శిబిరం అనంతపురం మార్క్సాసుపత్రి, పట్ట ణంలోని రేణుక ఆసుపత్రి సహకారంతో నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి, జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో చిన్న పిల్లల వైద్యుడు సి వి మదన్ కుమార్, ప్రముఖ గుండె వైద్య నిపుణులు అమర్ మహేష్, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ నాగరాజు పర్యవేక్షిం చారు. శిబిరంలో 200 మంది రోగులకుపరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొ న్నారు. పదిమందికి వ్యాధి తీవ్రత ఎక్కువగా గుర్తించి హాస్పిటల్ రిఫర్ చేయడం జరిగిందని తెలియజేశారు. వైద్య శిబిరానికి సహకరిం చిన న్యాయవాదుల సంఘానికి, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# పలువురికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే సతీమణి సుప్రియ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ గ్రామీణ ప్రాంతాలలో గల పలువురికి శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్వగృహంలో, సతీమణి సుప్రియ రూ. 1, 40,000ల ఆర్థిక సహాయాన్ని పలువురికి అందించారు. ఇందులో భాగంగా పట్టణంలోని రాజేంద్ర నగర్ లోని వరాల వరసిద్ధి వినాయక దేవస్థాన నిర్మాణానికి 50,000, వైయస్సార్ కాలనీలోని అయ్యప్ప స్వామి భజన మందిరం ప్రహరీ గోడ నిర్మాణానికి 50వేల రూపాయలు, తిక్క స్వామి నగర్లో నూతనంగా నిర్మించబోయే కేదారేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి 40000 రూపాయలు, పోతుకుంట గ్రామానికి చెందిన రామ్మోహన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఆ కుటుంబానికి అతని భార్య సులోచనకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురికి ఇటువంటి ఆర్థిక సహాయ కార్యక్రమాల పట్ల ఎమ్మెల్యే దంపతులు మానవతను చాటుకున్నారు.

# శివారు కాలనీలలో దాహార్తిని తీర్చండి

**-కాలనీవాసులతో నీటి విడుదల కోసం**
**ప్రైవేట్ వ్యక్తులు డబ్బు వసూలు చేయడం అక్రమం**
**కమిషనర్ కు ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్** వేసవి రాకముందే ధర్మవరం పట్టణంలో తీవ్ర త్రాగునీటి ఎద్దడి తీవ్ర స్థాయిలో ఉందని వాటిని పరిష్కరించి దాహార్తిని తీర్చాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం టిడిపి బృందం కమిషనర్ బండి శేషన్న కలిసి వినతి పత్రం సమర్పించారు. .ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలో గల ఇందిరమ్మ కాలనీ ఎల్3 లో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు సొంతంగా మేమే పైపులైన్లు వేసి నీటిని సరఫరా చేస్తున్నామని ఒక్కొక్క కొళాయి కనెక్షన్ కు ఐదు వేల రూపాయలు ఇవ్వాలని లేనిచో కుళాయి కనెక్షన్లు కట్ చేస్తామని బెదిరించి మరీ డబ్బులు వసూలు చేస్తున్నట్లు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. తక్షణమే ఎల్ 1 ఎల్ 2 కాలనీలోత్రాగునీటి సరఫరా లో ప్రైవేట్ వ్యక్తులు జోక్యం పూర్తిస్థాయిలో తగ్గించాలని,డబ్బులు వసూలు చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులో నమోదుకు సిఫార్సు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను డిమాండ్ చేశారు.

అదేవిధంగా అన్ని కాలనీలలో మున్సిపల్ విభాగంలో పనిచేసే వాటర్ మెన్లను నియమించి ప్రైవేట్ వ్యక్తుల జోక్యం పూర్తి స్థాయిలోనిర్మూలించాలని ఈ సందర్భంగా కమిషనర్ తెదేపా నాయకులు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పని కుమార్, పురుషోత్తం గౌడ్, నాగూర్ హుస్సేన్, శ్రీరాములు, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బార్లపల్లిలో శ్రీరాముని చిత్రపటం ఊరేగింపు



**రామగిరి మేజర్ న్యూస్:** త్వరలో జరగబోతున్న అయోధ్య రాముని ప్రతిష్ట సందర్భంగా రామగిరి మండలం దుబ్బార్లపల్లిలో రాములవారి చిత్రపటాన్ని ఊరేగించి స్వామివారి అక్షింతలను ప్రతి ఇంటింటికి పంపిణీ చేశారు. అదేవిధంగా భజనలు, శ్రీరామ నామస్మరణతో మారుమరోగింది. అలాగే ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పలు గ్రామాల్లో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం బొక్సం పల్లి, తురకలా పట్నం గ్రామ పంచాయతీలో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన భారతదేశంలో అన్ని రంగాల్లో వికసింప చేసి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందే విధంగా ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలబెట్టాలని ఉద్దేశంతో వికసిత్ సంకల్ప భారత్ యాత్రను ప్రజల ముందుకు తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల నుండి వచ్చినటువంటి ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలకు ఆ శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నటువంటి పథకాలను తెలియజేసి లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నం చేయాలని రొద్దం మండల బిజెపి అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్ కోరారు. అదేవిధంగా కార్యక్రమంలో ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన కింద అర్హులైన మహిళలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ కార్డులను కూడా వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బక్సంపల్లి గ్రామ సర్పంచ్, తురకలా పట్నం గ్రామ సర్పంచ్ లక్ష్మీ, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రషీద్, ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ భాగ్యలక్ష్మి, సిఎస్డిటి పోతన, ఏపీజీబీ బ్యాంక్ అధికారి విశ్వనాథ్, ఏవో ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ సిడిపిఓ శాంత లక్ష్మి, సూపర్ వైజర్ సుజాత, మరియు వివిధ శాఖల అధికారులు బిజెపి సీనియర్ నాయకులు గంగాధరప్ప, ఆదిమూర్తి, రామకృష్ణ, రాజు, మనోహర్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్స్ మహిళా సంఘాలు బక్సంపల్లి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఈ నెల 26న నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సామాజిక సేవకుడు, తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకులు ఉమర్ ఖాన్ తెలిపారు. పట్టనంలోని బాలుర ఉన్న పాఠశాల ఎదురుగా ఉన్న షాదీ మహల్లో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించునున్నామని బెంగళూరులోని సప్తగిరి హస్పిటల్కు చెందిన వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో గుండెకు సంబంధించి, నరాల వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ మొదలగు వ్యాధులకు పరీక్షలు నిర్వహించనున్నారని, అవసరమైన వారికి ఆపరేషన్లు, ఆరోగ్య శ్రీ ద్వారా బెంగళూరులోని సప్తగిరి హస్పిటల్లో నిర్వహించున్నారని, వైద్య పరీక్షలకు అవసరమైన ఈసిజి, రక్తపరీక్షలు, ఎకో స్కానింగ్ వంటివి ఉచితంగా నిర్వహిస్తామని, కిడ్నీలో స్టోన్ వున్న వారు ఖచ్చితంగా ఈ వైద్య శిబిరానికి హాజరై వైద్య చికిత్సలు చేయించుకోవాలని ఆయన కోరారు.

## ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలో విజేతగా మణూరు జట్టు



మడకశిర మేజర్ న్యూస్ : పట్టణంలోని సాయి నగర్ సచివాలయం పరిధిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీల్లో మణు రు జట్టు విజేతగా నిలిచిందని నిర్వాహులు తెలిపారు.శనివారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ ఫైనల్ క్రీడా పోటీల్లో మణురు – సాయి నగర్ జట్లు తలపడ్డాయి.ఈ పోటీలో టాస్ విన్ అయిన మనూరు జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 80 పరుగులను సాధించింది.తదనతరం బ్యాటింగ్కు దిగిన సాయి నగర్ జట్టు 59 పరులను సాధించి మొత్తం వికెట్లను కోల్పోయింది.క్రీడల అనంతరం నిర్వాకులు మనూరు జట్టు విజేతగాను సాయి నగర్ జట్టు రన్నర్ గాను విజయం సాధించారని పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలను తిలకించడానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మంజునాథ్' కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర 'హజరు కాగా అంపేర్లుగా ప్రకాష్ ' నాగభూషణలు నిర్వహిం చారు.క్రీడా పోటీల్లో విజేతగా నిలిచిన మణురు జట్టుకు క్రికెట్ క్రికెట్లను బహుమతిగా అందించారు.

## నిత్యావసర సరుకులు పంపిణి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: ఐఎఫ్ సిఓ ఆధ్వర్యంలో మైక్రో లెండింగ్ లో భాగంగా శనివారం కదిరి డివిజన్ లోని మండల కేంద్రం, గురి గానిప ల్లి, మర్రిమా నుదిన్నే, వంకమద్ది, పెదబ ల్లి, ధనియాని చెరువు గ్రామాల్లో నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అనంతపురం జిల్లా డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ వన్నూరుస్వామి మాట్లాడుతూ సంస్థ రాష్ట్రములో రైతులు, మహిళల ఆర్ధిక అభివృద్ధికి ఎన్నో సహాయ కార్యక్రమలు చేపడుతున్నదని, వాటిని ఉపయోగించుకొని రైతులు, మహిళలు ఆర్ధికంగా అభి వృద్ధి చెందాలని తెలియజేసారు. మహి ళలు స్వయం అభివృద్ధి చెందడానికి వారికీ ఆర్ధికంగా సహకరిస్తూ జీవనోపాధికి వస్తు ఉత్పత్తి శిక్షణ, పరిశ్రమ స్థాపన కు సహకారం అందిస్తుం దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు అడ్మిన్ మేనేజర్ శ్యామ్, రీజనల్ మేనే జర్ హుస్సేన్ వలి, డి పిఆర్ఓ లు సుంకన్న , జయన్న డివిజనల్ మేనేజర్ రఫీ, డీలర్ మాబున్ని, మండల ఎగ్జిక్యూటివ్ లు పాల్గొన్నారు.

## టిడిపి జెండా బహూకరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ చేపట్టిన సోషల్ మీడి యాలో ఉత్సాహంతో పని చేసిన కొండకమర్ల గ్రామానికి చెందిన గండికోట ఇర్షాద్ కు, తెదేపా సెంట్రల్ కార్యా లయం నుండి సీల్డ్ తో కూడిన తెలుగుదేశం పార్టీ జెండాను పంపా రు. ఆ జెండాను శని వారం పుట్టపర్తి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి, పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా బహుకరించారు. పార్టీ కార్యక్రమాల్లో మున్ముందు మరింత ఉత్సాహంతో పాల్గొనాలని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, తెలు గుదేశం బీసీ రాష్ట్ర నాయకులు అంజనప్ప, అంజన్ రెడ్డి తో పాటు పలువురు న్నారు.

## వరుసగా బోరు బావుల కేబుల్ వైర్ల చోరీ

### – చోద్యం చూస్తున్న పోలీసులు

మడకశిర మేజర్ న్యూస్ : నెల రోజులుగా వరుసగా రైతన్నల వ్యవసాయ బోరు బావులకు సంబంధించి కేబుల్ వైర్లు'స్టార్టర్లు చోరీకి గురి అవుతూ వస్తున్నాయి.వీటిని అరికట్టాల్సిన పోలీస్ శాఖ నిద్రమత్తులో జోగుతు'చోద్యం చూస్తూ రావడంతో దుండగులు పెట్రేగిపోతూ అన్నదాతల వ్యవసాయ విద్యుత్ ఉపకరణాలపై పడుతూ దోచుకెళ్ళిపోతున్నారు.ఇప్పటికే గుండుమల 'కదిరేపల్లి 'గుర్రప్పకొండ ' సిద్ధగిరి' సింగేపల్లి 'తదితర గ్రామాల్లో కొట్ట పొలాల పైబడి 35కు పైగా వ్యవసాయ బోర్లు సంబంధించి కేబుల్ వైర్లను దోచుకు వెళ్లారు.తాజాగా శుక్రవారం రాత్రి పట్టణం కూతబెట్టి దూరంగా ఉంటున్న హిందూపురం రోడ్లో వుంటున్న రైతు రవికుమార్ సంబంధించిన కేబుల్ వైరు ' స్టార్టర్ ను దొంగలు దోచుకెళ్లారు.దీంతో బాధిత రైతు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు సైతం చేశారు. ఇప్పటికైనా పోలీసులు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించి గస్తీని ముమ్మరం చేసి అన్నదాతల వ్యవసాయ పేర్లకు సంబంధించి కేబుల్ వైర్లు స్టార్టర్లు 'చోరీ గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముక్తకంఠంతో అర్తిస్తున్నారు.



# రైతు విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేద్దాం!



అమడగూరు, మేజర్, న్యూస్: పుట్టపర్తి నియోజక వర్గంలోని ఆరు మండ లాల రైతాంగానికి సాగునీటిని అందిం చాలని ఉద్దేశంతో నియోజకవర్గంలోని 193 చెరువులకు కృష్ణా జలాలను నింపి పుట్టపర్తి నియోజక వర్గాన్ని కరువు రహి త ప్రాంతంగా తీర్చిది ద్దాలని దృఢ సంక ల్పంతో పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి సారథ్యంలో చేపట్టిన వైయస్సార్ రైతు విజ య సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని మండల వైఎస్సార్సీపీ శ్రేణులు పిలుపుని చ్చారు. ఆదివారం వైయస్సార్ రైతు విజయ సంకల్పయాత్ర మండలానికి చేరుకుం టుందని మండలం లోని మలకవారిపల్లె ఎగువ తాండ, దిగువ తండా, మలక వారి పల్లి, తుమ్మల, కొత్తపేట, సద్దుల వాండ్లపల్లి, వెంకట్ నారాయణ పల్లి, వెంకట్ నాయనపల్లి క్రాస్, కొట్టువారిపల్లి, ఎర్రగొండ వారి పల్లి, గువ్వలపల్లి, మామిడి మాకలపల్లి రోడ్డు, గుండు వారి పల్లి, ఆమడగూరు వరకు మూడవరోజు పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పాద యాత్ర కొనసాగు తుందని మండల వైఎస్ఆర్సిపి శ్రేణులు ఓ ప్రకటనలో తెలి పారు. మండలంలోని రైతాంగం తో పాటు, అన్ని వర్గాల ప్రజలు, వైఎస్ఆర్సిపి ప్రజాప్ర తినిధులు, నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు.

## గ్రంథాలయ శిస్తు వసూలుకు కృషి చేయాలి : గ్రంథాలయ కార్యదర్శి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీ నుండి రావాల్సిన గ్రంథాలయ సేసే సకాలంలో వసూలుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ గ్రంథా లయాధికారికి సూచించారు. శనివారం స్థానిక గ్రంథాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రంథాలయంలో పాఠకులకు అందుతున్న సేవలను, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథా లయాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తిం చాలన్నారు. తమ దైనందిన చర్యలో భాగంగా గ్రంథాలయ సందర్శనను ఒకటిగా చేసుకోవాలన్నారు. అన్ని వర్గాల పాటకుల అభిరుచి మేరకు నవలలు, కథా పుస్తకాలు, గ్రంథాలు, దినపత్రి కలు, ఉద్యోగార్తుల పోటీ పరీక్షలకు అవసరమైన సమాచారాన్ని, చిన్నారులలో విజ్ఞానం వినోదం పెంపొందిం చడానికి అవసరమైన పుస్తకాలను గ్రంథాలయంలో అందుబా టులో ఉంచడం జరిగింద న్నారు. గ్రంథాలయాల ప్రాముఖ్య తను గుర్తించిన ప్రభుత్వం గ్రంథాల యాల అభివృద్ధి మౌలిక వసతుల కల్పన పాఠకులకు సౌకర్యాలు కల్పిం చడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీ వసూలు చేసే గ్రంథాల య సెస్సు ను సకాలంలో వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలని గ్రంథాలయాధికారి బొజ్జె నాయక్ కు తెలిపారు.



## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హామీ..



కదిరి, మేజర్ న్యూస్ : ప్రభుత్వం లోకి విలీనం కాబడిన ఆర్టీసీ ఉద్యో గుల సమస్యల పరి ష్కారం కోసం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ర మణారెడ్డి, ప్రధాన కారదర్శి వై.శ్రీనివాస రావులతో నేడు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు అయిన బ్రహ్మ నందరెడ్డి, కోటేశ్వ రరావులతో హెడ్ ఆఫీసులో జరిగిన చర్చలు ఫలప్రదము అయినట్లు వారు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు రిటైర్డు సమయంలో వైద్య సౌకర్యము పునరుద్ద రిస్తామని, స్పెషల్ సర్వీసులు పంపిన ప్పుడు నిర్బంద సెలవులు వేయబడవని, జీతం తో పాటు లీవు ఇస్తామని, విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తామని, 3873 మంది డ్రైవర్లను నియ మిస్తామని, మెడికల్ బోర్డు ద్వారా అన్ ఫిట్ కాబడిన డ్రైవర్లకు ప్రత్యామ్యాయ ఉద్యో గం ఇస్తామని, కె.ఎం.పి.ఎల్ లో డ్రైవర్లను వేధించ కూడదని, క్రమశిక్షణా చర్యలను లేకుండా కేసులను పరిష్కరి స్తామని, అంగీకరించిన మేరకు ఇంటి అద్దె ఇస్తామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాసరాజు, శివారెడ్డి, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలపరిధిలోని ఓరువాయి పంచా యతీ కుమ్మర వాండ్లపల్లి చెందిన లోకేష్ (24) ఇంట్లో ఎవరూలేని సమ యంలో ఊరివేసుకొని మృతి చెందారు. పోలీ సులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి భౌతిక కాయాన్ని పోస్టుమార్ట్ర నిమిత్తం కదిరి ప్రభుత్వా సుపత్రికి తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ లింగన్న తెలిపారు. గ్రామంలో అందరికీ ఆప్యాయంగా పలకరించే లోకేష్ మృతిపట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఎంజెపి గురుకులాలు ప్రభుత్వ కొలువులకు నిలయాలు

### – ప్రిన్సిపాల్ ప్రసాద్







లేపాక్షి మేజర్ న్యూస్:–మహాత్మ జ్యోతిబాపులే గురుకుల పాఠశాలల విద్య సంస్థల నుండి వచ్చిన విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ కొలువుల పంట పండించారని, ఈ విద్య సంస్థలు ప్రభుత్వ కొలువులకు నిలయాలని శ్రీ సత్య సాయి జిల్లా మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాలలు, కళాశాలల కన్వీనర్ ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాత పరీక్షలో లేపాక్షి ,టేకులోడు పాఠశాలల విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు అరుణాచలం, ప్రైసీ, నాగ మంజుల ఎంపిక కావడం జరిగింది అని,ఈ ముగ్గురు విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు గురువులకు, పాఠశాలలకు ఎంతో గర్వకారణమని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా శివకుమార్



మడకశిర మేజర్ న్యూస్ : పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ 'అధిష్టానం ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని లక్ష్యసిద్ధితో సాధించడాన్ని గుర్తించిన జిల్లా పార్టీ అధినాయకత్వం కే ఎన్ ఎం శివకుమార్ జిల్లా తెలుగు యువత ఉపాధ్య క్షుడిగా నియమిం చింది. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో లోని పార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశం మేర ' 'నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి సూచనలతో జిల్లా పార్టీ అధ్యక్షుడు పార్ధసారథి మండల కేంద్రం అమరాపురం కు చెందిన కేఎన్ఎమ్ శివకుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకం వుంచి గురుతర బాధ్యతను అప్పజెప్పిన అధినాయ కులకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ పెద్దలు నాపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిబద్ధతతో పార్టీనీ మరింత బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని నూతంగా జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా ఎంపికైన శివకుమార్ తెలిపారు.

# రైతుల సంక్షేమమే జగనన్న ధ్యేయం : ఎమ్మెల్యే దుద్దుకుంట

**– 193చెరువులకు నీళ్లు తెస్తా..**

**– 2024లో జగన్ కి అధికారం ఇవ్వండి**



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** ఈ ప్రాంతంలోని రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ఆనాడు నల్లమాడ బహి రంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంతంలోని 193 చెరువులకు నీళ్లు ఇస్తామని చెప్పాడు. చెప్పిన మాట ప్రకార మే చెరువులను నింప డానికి రూ.868 కోట్ల ను మంజూరు చేశారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. శనివారం డాక్టర్ వైయ స్సార్ రైతు విజయ సంకల్ప పాదయాత్ర లో భాగంగా మండ లంలోని కుసుమవారి పల్లి నుండి దొన్నికోట వారిపల్లి వరకు రైతులతో కలిసి పాద యాత్ర నిర్వహిం చారు. అందులో భాగంగా గాజుగుం టపల్లి గ్రామంలో మహి ళలు, రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు, వైయస్సార్, రైతు భరోసా, అందులో భాగంగానే 193 చెరువులకు నీళ్లు నింప డానికి అన్ని ప్రణా ళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి రాష్ట్ర రైతాంగ సమస్యలను, దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో డ్వా క్రా మహిళల రుణ మాఫీ గాని, బంగారు రుణాలపై మాఫీ గాని చేయలేదని, తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక వెంటనే నాలుగు విడుదలగా మహిళా సంఘాలకు సంబంధించిన రుణా లు మాఫీ చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే మూడు విడతలు డ్వాక్రా రుణమాఫీ చేశా మని, త్వరలో నాలుగో విడత రుణమాఫీ ముఖ్య మంత్రి చేస్తారని ఆయన మహిళలకు భరోసానిచ్చారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన, ఇవ్వని హామీలు కూడా అమలుప రుస్తు న్నాడని ఇది ప్రజలు గ్రహించాలన్నారు.

చంద్రబాబు నాయుడు చెప్పే మోసపూరిత వాగ్దానాలను నమ్మి మోసపోకండి అని ఎమ్మెల్యే తెలిపారు. 2024లో మరొక మారు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే ఈ రాష్ట్రం, అభివృద్ధి చెందుతుం దని తద్వారా పేదలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తారని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు కుసుమ వారి పల్లి, గాజుగుంటపల్లి గ్రామా ల్లో నాయకులు, కార్య కర్తలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తల జన సందో హంలో పాదయాత్ర విజయ వంతంగా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాజు నాయుడు, మార్కెట్ యాడ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, సర్పంచ్ బాబా ఫక్రుద్దీన్, గోవిందు, జగన్మోహన్ చౌదరి, ఇతర సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో అధ్యక్షులు, ఎద్దుల రామసు బ్బారెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, ప్రభాకర్ నాయుడు, భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయ కులు తుమ్మల షామీర్ భాష, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు, నాయకులు, కార్యక ర్తలు, డీలర్లు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# కూడేరు పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**– పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలించి కీలక కేసులు సమీక్షించిన ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కూడేరు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆకస్మికం గా తనిఖీ చేశారు . పోలీస్ స్టేషన్లలోని రిసెప్షన్, లాకప్, కంప్యూటర్ గది, రైటర్ గది పరిశీలించారు. పోలీసు స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకు న్నారని... ఇలానే కొనసాగించాలన్నారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రజలతో గౌరవంగా వ్యవహరిం చాలని సూచించారు. పోలీసు స్టేషన్ లలో నిర్వహించే పలు రికార్డులు పరిశీలించి... కీలక హత్య కేసులను సమీక్షించారు. రానున్న రోజుల్లో మరింత సమిష్టిగా శ్రమించాలి. గ్రామస్థాయిలో పరిస్థితులను లోతుగా అధ్యయనం చేయాలి. సమస్యలు ఉత్పన్నం కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో సమస్యల కు కారణమయ్యే వారిని గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి. గ్రామాలు ప్రశాంతంగా కొనసాగేలా ప్రజలను సమాయత్తం చేయాలన్నారు. సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాలలో మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

సైబర్ నేరాలు, దిశా యాప్, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, వంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు. అంతేగాక ఎప్పటికప్పుడు గ్రామాల లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తున్న వారి వివరాలను వెంటనే అధికారులకు దృష్టికి తీసుకురా వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

# జేఎన్టీయూ ఉపకులపతిగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** అనంతపురము జేఎన్టీయూ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు శనివారం భాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వర్శిటి అభివృద్ధికి ప్రతి ఉద్యోగి తోడ్పాటును అందించాలని కోరారు. రాబోవు కాలంలో యూనివర్సిటీని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్ళడానికి తగిన కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్ , రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, వర్శిటి డైరెక్టర్లు, ఆచార్య వి.సుమలత, ఆచార్య ఇ. కేశవ రెడ్డి, ఆచార్య కిరణ్మయి, ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య పద్మ సువర్ణ , ఆచార్య ఎ. సురేష్ బాబు, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి , ఆచార్య యన్. విశాలి, ఆచార్య వి.బి. చిత్ర , ఆచార్య పి. సుజాత , ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ , వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి, కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి, పిఆర్ఓ డాక్టర్ యం. రామశేఖర రెడ్డి, హెచ్ఓడిలు, భోధన సిబ్బంది, కోఆర్డినేటర్లు, అడహక్ సిబ్బంది, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది పలువురు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

# జైశ్రీరామ్ భక్తమండలి ఆధ్వర్యంలో శ్రీరామ ఉత్సవాలు

తాడిపత్రి మేజర్ న్యూస్ : అయోధ్య లో శ్రీ బాల రాముని విగ్రహం ప్రతిష్ట పురస్కరించుకుని తాడిపత్రి పట్టణంలో జైశ్రీరామ్ భక్త మండలి ఆధ్వర్యంలో శ్రీరామ ఉత్సవాలు శనివారం నిర్వహించారు. తాడపత్రి పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుండి టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ నుండి అశోక్ పిల్లర్ సర్కిల్ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం,మెయిన్ బజార్ మీదుగా గాంధీ కట్ట వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రముఖులు భక్త బృందాలు విద్యార్థిని విద్యార్థులు చే హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ నగర సంకీర్తన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ భక్తమండలి అధ్యక్షులు నిచ్చెనమట్ల రాధాకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు అంకాల రెడ్డి , కార్యదర్శి సింగరి లక్ష్మీనారాయణ,, పోతుల గంగాధర్ యాదవ్, రామాంజనేయులు, ఆంజనేయులు, ఈశ్వర్ రాజు, సాయి ,లక్ష్మీనారాయణ, ఏబీవీపీ అఖిల్ కుమార్ రెడ్డి, సాయి, కార్తీక్, భూపాల్ ,మనోజ్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు



# నేడు ఆటోలో ఉచిత ప్రయాణం



రొళ్ల, మేజర్ న్యూస్ :యావత్ భారత దేశంలోని అయోధ్య లో 22 న ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యలో చేపట్టిన రామ రాముని విగ్రహ ప్రతిస్థాపన కార్యక్రమా న్ని పురస్కరించు కొని రొళ్ల నుంచి అగళి కి, అగళి నుంచి రొళ్ల కు ఆటో లో ప్రయాణం మందిరం ఉచితంగా తీసుకువెళుతున్నట్లు ఆటో యూనియన్ డ్రైవర్స్ తెలిపారు. ఈ ప్రతిష్టాపన మహెూత్సవం ప్రారంభి స్తున్న సందర్భంగా భక్తులు వివిధ రూపాలలో తమ భక్తిని చాటుకుం టున్నారు. ఈ అవకాశాన్ని రోళ్ల ఆగలి మండలాల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆటో డ్రైవర్ పవన్ పేర్కొన్నారు. నేడు రొళ్ల ఎస్ఐ మధు రామచంద్రుడు జెండా ఊపి ఉచిత సేవను ప్రారంభించనున్నట్లు పవన్ తెలిపారు. అలాగే ఈ అవకాశాన్ని రోళ్ల ఆగలి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సిబ్బంది సమస్యలపై ఎస్పీ జూమ్ కాన్ఫరెన్స్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు సిబ్బంది సమస్య పరిష్కారంపై దృష్టి సారిం చారు. విధులు చేయించుకోవడమే కాదు వారి సంక్షేమం కూడా ముఖ్యమని భావించారు. జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలోని సివిల్, ఏ.ఆర్ పోలీసు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. విధుల్లో , వ్యక్తిగతంగా సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందు లు, సమస్యలపై ఆరా తీశారు. వివిధ రకాల సమస్యలను ఎస్పీ గారి దృష్టికి తెచ్చారు. ఎస్పీ గారు కూడా స్పందించి సిబ్బంది విన్న పాలు, విజ్ఞప్తులను నిబంధనలను అనుసరించి పరిష్కరిస్తామ ని తెలియజేశారు. కొన్ని సమస్యలకు అప్పటికప్పుడే పరిష్కరించారు.

## సమస్యల పరిష్కారానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికి వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్కేయూనివర్సిటీలో పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్స్ సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిని అనంతపురం నగరం లో కలసి అకడమిక్ కన్సల్టెంట్ల ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా యూనివర్సిటీలో 80 మందికి పైగా మేము అకడమిక్ కన్సల్టెంట్స్ గా గంటల ప్రకారంగా వేతనంతో పని చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వివిధ వర్శిటీలలో మా మాదిరి పని చేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్స్ కు గంటల ప్రకారం వేతనం కాకుండా 110 జీవోను అములు చేసి నెల వేతనం ఇవ్వడం జరుగుతుందని వారు ఆయనికి తెలియజేశారు. మాకు మాత్రం ఇంతవరకు జీఓను అములు చేయలేదని మాకు కూడా అములు చేయించాలని వారు ఆయనను కోరారు. దీనికి ఆయన స్పందించి మీకు న్యాయం జరిగేలా చూస్తానని వీలైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చినట్లు వర్సిటీ అకడమిక్ కన్సల్టెంట్స్ కన్వీనర్ సయ్యద్‌ఉసేని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయచంద్రరెడ్డి, వీరరాజు,కమలాకర్,కరుణాకర్ సాకే రాజు, తదితరులు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## పట్టు రైతులు రీలర్లను వెంటనే ఆదుకోవాలి



రొళ్ల, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి హిందూపురం పట్టణ కేంద్రంలో గత నాలుగు రోజుల నుండీ జరుగుతున్న సమ్మె లో నియోజకవర్గం రైతులు పాల్గొన్నారు. నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా పట్టు రైతులు, రిలార్లకు ఇవ్వాల్సిన ఇన్సెంటీవ్‌ను వెంటనే విడుదల చేసి, రైతులను ఆదుకోవాలని మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండు మల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రైతులు రీలర్లు డిమాండ్ చేశారు. పట్టు రైతులు చేస్తున్న దీక్షకు శనివారం సంగిబావం తెలిపి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతు 2019 నుంచి ఇప్పటివరకు హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్‌కు సంబంధించి రూ.60 కోట్లు బకాయిలు రావాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 12 సార్లు సజ్జలను కలిసి సమస్యను విన్నవించిన పట్టించుకోకపోవడం దారుణమన్నారు . 15 రోజుల్లో బకాయిలను విడుదల చేస్తామని చెప్పి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా విడుదల చేయకపోవడం తో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బేవినహల్లి ఆనంద్, రైతు సంఘం అధ్యక్షుడు సోము పట్టు రైతులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణకు జోనల్ కమిటీలు ఏర్పాటు

**- రాయలసీమ జోన్ కన్వీనర్‌గా భవాని రవికుమార్**

**- అనంత నాయకులకు సముచిత స్థానం**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: 2024 ఎన్నికలకు జనసేన పార్టీ సమాయత్తం అవుతోంది. పవన్ కళ్యాణ్ పాల్గొనే కార్యక్రమాలు, సభల నిర్వహణ సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర, గోదావరి, సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ 1, రాయలసీమ 2 జోన్లుగా ఈ కమిటీలను నియమించారు. ఈ కమిటీలకు కన్వీనర్లు, కో కన్వీనర్లు, సభ్యులను నియమిస్తూ శనివారం నిర్ణయం తీసుకున్నారు. ఇందులో లీగల్, డాక్టర్ సెల్స్ తరపునా సభ్యులు ఉంటారు. వీరితో ఆదివారం జనవరి 21 మధ్యాహ్నం 2గం.కు మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతపురం జిల్లాకు చెందిన జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ ను రాయలసీమ జోన్ 2 కన్వీనర్ గా నియమించడం విశేషం. అలాగే అనంత జిల్లాకు చెందిన గల హర్ష, సాకే పవన్ లను కొకన్వీనర్లుగా నియమించారు. అదేవిధంగా టింకు, నవీన్, ఆటో ప్రసాద్ తదితరులకు ఈ కమిటీలో చోటు లభించింది. జనసేన పార్టీని బలోపేతం చేయడంలో అహర్నిశలు కృషి చేస్తున్న జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ ను రాయలసీమ జోన్ 2 కమిటీ కన్వీనర్ గా నియమించడం పట్ల పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు భవాని రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో అన్నదానం..

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని శ్రీనివాసపురంలో ఉన్న శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమం లో ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చంద్రిక, రంగనాయకులు దంపతుల కుమారుడు భవిత్ రాయల్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను వృద్ధులు, ఆశ్రమ వాసులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి, ట్రస్టు సభ్యులు హుస్సేన్ బాషా, బాబావలి పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం

**- ఎమ్మార్పీఎస్ నాయకులు**



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : భారత రాజంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డా బిఆర్ అంబేద్కర్ 206 అడుగుల కాంస్య విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అని స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శనివారం ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై భీమలింగ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విదంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు వందల కోట్లతో, రెండు వందల ఆరు అడుగుల ఏతైనా విగ్రహాన్ని వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం వలన ఆంధ్రప్రదేశ్ లోని దళిత, గిరిజనులు సంతోషించాల్సిన విషయం విజయవాడను కేంద్రంగా చేసుకొని ఇలాంటి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఏ నాయకుడికి రాని ఆలోచన ఒక్క జగన్ మోహన్ రెడ్డి గారికి వచ్చిందంటే దళితులపట్ల ఆయనకున్న అపార గౌరవం, అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు కోసం కూడా కృషి చేస్తారని వచ్చే ఎన్నికలలో దళితులకు సమాన అవకాశాలు కల్పిస్తారని ఇంత పెద్ద విగ్రహం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డికు ఎమ్మార్పీఎస్ నాయకులు వై భీమలింగ, మురళి, సంపత్, రమేష్. పత్రిక ముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు.